తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
13 అక్టోబర్ 2025
పేజీలు : 08
Follow :



# చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..

**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 12(జనంసాక్షి):** పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని చిన్నారులకు భావి జీవితం బాగుండాలంటే పోలియో చుక్కల మందును తప్పకుండా వేయించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఆదివారం వరంగల్ నగరంలోని చింతల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు కలెక్టర్ పల్స్ పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

వార్త మెయిన్ 3లో

# కొత్తకోట రచనలు సామాజిక మార్పు కలిగిస్తాయి



- కేంద్ర సాహితీ అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్
- వాగ్దేవి కాలేజీలో పుంజు తోక సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం

వరంగల్ బ్యూరో, అక్టోబర్ 12 (జనం సాక్షి) : కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి రచనలు సామాజికంగా మార్పు కలిగించే విధంగా వున్నాయని కేంద్ర సాహితీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్ తెలిపారు. మిత్ర మండలి అధ్వర్యంలో విశ్రాంత ఐపిఎస్ అధికారి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి రచించిన 'పుంజు తోక' సంపుటి అవిష్కరణ సభను ఆదివారం హన్మకొండలోని వాగ్దేవి కళాశాలలో సమావేశ ప్రాంగణంలో ఏర్పాటు చేసారు.

వార్త మెయిన్ 3లో

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 12(జనంసాక్షి) :** ములుగు జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఎస్ఎస్ తాడ్వాయి మండలం లోని మేడారం లో శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026 ఏర్పాట్ల పై ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నందున, ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో వెల్లడించారు.



# అగ్రవర్ణాల చేతిలో కీలుబొమ్మలుగా మారిన ఆదివాసీ కోయ నాయకులు

- కాపాడుకునేందుకు ఏస్థాయి పోరాటానికైనా సిద్ధమే..
- లంబాడీ జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎల్ జేఏసీ నేతలు..

**మహబూబాబాద్ ప్రతినిధి,అక్టోబర్ 12 (జనం సాక్షి):** లంబాడీల అస్తిత్వం, ఎస్టీ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం లంబాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్. జేఏసీ) ఆధ్వర్యంలో ఆదివారం కోటి బిసిసిఇ కాన్ఫరెన్స్ హాల్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎల్.జేఏసీ సమన్వయకర్త జాటోత్ కిషన్ నాయక్

సమావేశంలో ముఖ్య వక్త మాజీ ఎంపీ మంత్రి దారావత్ రవీందర్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబల్ నాయక్ లు మాట్లాడుతూ, తెలంగాణలోని కొంతమంది కోయ తెగకు చెందిన రాజకీయ నాయకులు అగ్రవర్ణ పెట్టుబడిదారుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారిపోయి, రాజ్యాంగబద్ధంగా ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడీలను తొలగించాలని డిమాండ్ చేయడం అప్రజాస్వామిక చర్య అని ఆక్షేపించారు. లంబాడీలను దూషించే వారిపై దేశద్రోహ కేసులు నమోదు చేయాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. మిగతా 6లో..

# కాళేశ్వరం ప్రాజెక్ట్ ముంపు బాధితులందరికీ పరిహారం అందిస్తాం



- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్

మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 12 (జనంసాక్షి) : కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన అర్హత కలిగిన ముంపు బాధితులు అందరికీ పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు పట్టణంలోని శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో కోటపల్లి మండలం బబ్బెర చెలక, దేవులవాడ గ్రామాల రైతులతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, కోటపల్లి మండల తహసిల్దార్ రాఘవేంద్ర లతో కలిసి హాజరయ్యారు.

వార్త మెయిన్ 7లో

## ఝాన్సీరెడ్డి పదివేలు ఆర్థిక సాయం



**పెద్దవంగర అక్టోబర్ 12 (జనంసాక్షి) :** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పొర్ల సతీష్ (28) ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం మృతుడి కుటుంబ సభ్యులను 10 వేల ఆర్థిక సాయం గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, సీనియర్ నాయకుడు సంకపెల్లి రవీందర్ రెడ్డి, చిలుక దేవేంద్ర, చిలుక సంపత్,బోనగిరి లింగమూర్తి,తో కలసి అందించారు,వారి వెంట చిలుక సోమయ్య, అన నపురం వినోద్, పేరం నరేష్, సురేష్, తదితరులు ఉన్నారు.

### స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో
## ఉచిత వైద్య నిర్వహించారు



**భూపాలపల్లి, అక్టోబర్ 12 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రూరల్ గొర్లవీడు గ్రామంలో స్టార్ చిల్డ్రన్ అండ్ జనరల్ హాస్పిటల్ , తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్టార్ హాస్పిటల్ వారు జనరల్ ఫిజీషియన్ పీడియాట్రిషన్ ఇద్దరు డాక్టర్లు గ్రామంలోని ప్రజలను పరీక్షించి వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి పిల్లలకు పెద్దలకు చూసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది . స్టార్ హాస్పిటల్ యాజమాన్యం ఇంకేదైనా గ్రామంలో మమ్మల్ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ని సంప్రదిస్తే ప్రతి ఊర్లో కూడా క్యాంపులు ఏర్పాటు చేసి ఉచితంగా వైద్యంతోపాటు మందులు కూడా అందిస్తామని యాజమాన్యం ప్రకటించారు . అనంతరం తెలంగాణ రాజ్యా ధికార పార్టీ జిల్లా నాయకులు రవి పటేల్ మాట్లాడుతూ .. స్టార్ హాస్పిటల్స్ వారు చేస్తున్న ఈ మంచి పనిలో మేము కూడా భాగస్వామ్యం అయినందుకు సంతోషంగా ఉందని మా పార్టీ ఎజెండాలోని వైద్యం అనే అంశం నిరుపేద మధ్యతరగతి కుటుంబాలకు తోడ్పాటు అందిస్తుందని ప్రజలకు మరింత చేరువడం ప్రజలలో మమేకమై వారి సమస్యలు ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడం మా బాధ్యతగా భావించి ఈ యొక్క మంచి కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వాములు చేసినందుకు సహకరించినందుకు గ్రామ ప్రజలకు స్టార్ హాస్పటల్ వారికి కృతజ్ఞతలు తెలియజేసిన రవి పటేల్ ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నేతలు గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

### రంగసాయిపేటలో
## విజయవంతంగా పల్స్ పోలియో

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 12 (జనంసాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని రంగసాయిపేటలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది ఈ మేరకు 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనాపూర్ణ చందర్ స్థానికంగా ఉన్న రంగశాయపేట అర్బన్ హెల్త్ సెంటర్లో పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారం భించారు .ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 0 నుంచి 05 సంవత్సరాల లోపు పిల్లలకు ప్రతి తల్లిదండ్రి విధిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు.పోలియో రహిత సమాజ నిర్మాణమే అందరి ఆకాంక్ష అని తెలిపారు. పోలియో నిర్మూలన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్ర మంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు, సిబ్బంది పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



### సమత జూనియర్ కళాశాలలో
# ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**తొర్రూరు ,11 అక్టోబర్ (జనంసాక్షి):** తొర్రూరు పట్టణ కేంద్రంలోని సమత జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి.ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దవంగర మండల విద్యా అధికారి బుధారపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య చాలా క్లిష్టమైన దశ కౌమార దశలో ఉన్న మీరు ఎలాంటి ఒత్తిడిలకు లోను కాకుండా మీ చదువును కొనసాగించి ఉత్తమ ఫలితాలు సాధించి సమత జూనియర్ కళాశాల కి మంచి పేరు తీసుకురావాలి,ఇంకా ఎంట్రన్స్ ఫలితాలలో కూడా రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాదించాలి అని తెలిపారు.కళాశాల కరెస్పాండెంట్ కోట. రఘునాథరెడ్డి మాట్లాడుతూ 2001 లో స్థాపించిన సమత జూనియర్ కళాశాల 24 సంవత్సరాలుగా వందల మంది విద్యార్థులు మంచి ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందారు,ప్రస్తుతం తొర్రుర్ లో ఒకే ఒక ప్రైవేట్ జూనియర్ కళాశాల ఉంది , ఎక్కడికో సుదూర ప్రాంతాలకు పోకుండా దగ్గర్లో ఉన్న మండల కేంద్రంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నాము,కాబట్టి మీరు కూడా వినియోగించుకోవాలి,అనంతరం కళాశాల డైరెక్టర్ రామిరెడ్డి మాట్లాడుతు ఉజ్వల మైన భవిష్యత్తు మీకు ఉంది మంచి ఫలితాలు సాధించాలని, ఆశీర్వదించారు, కళాశాల ప్రిన్సిపాల్ జంజీరాల .రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఏలాంటి వ్యసనాలకు పోకుండా,సామాజిక మధ్యమాలకి దూరంగా ఉంటూ,క్రమశిక్షణ తో మీ విద్య ముందు కు సాగితే మీరు ఉన్నత శిఖరాలని అధిరోహిస్తారు



అనితెలిపారు. సమావేశ అనంతరం విద్యార్థిని, విద్యార్థుల నృత్యాలతో కళాశాల ఆవరణ మొత్తం సంబరాలతో మిన్నంటింది.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరంగల్ మండల రేషన్ డీలర్ల సంఘం
### పూర్తి కార్యవర్గం ఎన్నిక



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 12 (జనంసాక్షి) :** వరంగల్ మండల రేషన్ షాప్ డీలర్స్ సంక్షేమ సంఘం పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఆదివారం కాసుబుగ్గలో సంఘం ప్రధాన కార్యదర్శి కుసుమ రాజేందర్ గృహంలో అధ్యక్షులు గజ్జి గోవర్ధన్ సమక్షంలో ఎన్నుకున్నారు. గత నెల 28 నాడు ఎలక్షన్ ద్వారా వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా గజ్జ గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా కుసుమ రాజేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఇందులోచీఫ్ అడ్వైసర్ గా బండి లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా మడి శెట్టి. కొమురయ్య పటేల్. సదానందం. (సాగర్), ముఖ్య సలహాదారులు గా జి. గోపాల్ రావు. సోమేశ్వరులు, జాయింట్ సెక్రటరీలుగా రాజ్ కుమార్. భద్రయ్య, కోశాధికారి గా బస్వరాజు సాంబయ్య, ప్రచార కార్యదర్శి షబ్బీర్ , ఆర్గనైజర్ . లలిత, కుమార స్వామి, ఇంతియాజ్, లలిత్, ఆయేషా, రావుఫ్, కార్యవర్గ సభ్యులు.యాదగిరి,యాకాదర్శి బస్వరాజు రమేష్, సత్యనారాయణ జన్ను దేవరాజు నరసయ్య, శ్రీరామ్ కల్పన, విజయ, శ్రీను ,సుకన్య (రమేష్) తదితరులను ఎన్నుకున్నారు.

## జిల్లా అధ్యక్ష పదవికి నామినేషన్లు దాఖలు



**ఖానాపూర్ అక్టోబర్ 12 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి నామినేషన్లు దాఖలవుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం లు వేరువేరుగా నామినేషన్లు దాఖలు చేశారు. ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నామినేషన్లు దాఖలు అయ్యాయి. కాగా ఒకే మండలం నుండి ప్రముఖ నాయకులు ఇద్దరు జిల్లా అధ్యక్ష పదవి రేసులో ఉండడం, ఇరువురు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో ప్రధాన చర్చనీయాంశమైంది. నియాంశమైంది. వేరువేరుగా నామినేషన్లు వేసిన వీరి వెంట స్థానిక ఆత్మ చైర్మన్ తోట సత్యం, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యుడు యూసుఫ్ ఖాన్, నాయకులు స్వప్నిల్ రెడ్డి, జంగిలి శంకర్, రాజు నాయక్, వీరేష్, ఉన్నారు.

## మేనల్లుని పెళ్లికి మంత్రికి ఆహ్వానం



**బెల్లంపల్లి, అక్టోబర్ 12, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణానికి చెందిన జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అమ్జద్ ఆదివారం మంచిర్యాలలో జిల్లా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి తన మేనల్లుడు ఫహీమ్ వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానం అందించారు. సోమవారం పెద్దపల్లిలో వివాహం, మంగళవారం మంచిర్యాలలో రిసెప్షన్ ఉన్నందున హాజరు కావాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అక్బర్, ఇతర నాయకులు ఉన్నారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 12 (జనంసాక్షి) :** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. హనుమకొండ లోని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాసానికి చేరుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, తదితరులతో కలిసి దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దొంతి మాధవరెడ్డి కుటుంబ సభ్యులను రాష్ట్రమంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంతకుముందు రాష్ట్ర మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ పై హైకోర్టు స్టేకు వ్యతిరేకంగా నిరసన

**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 12 (జనంసాక్షి):** శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలియజేశారు. ఆదివారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు పద్మశాలి స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలియజేశారు . ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ... స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా కూడా మెజార్టీ సంఖ్యాకులైన అయినా బీసీలకు దక్కాల్సిన హక్కులు , రాజ్యాధికారంలో వాటా రాకుండా పోవడం వల్ల బీసీలు వెనుకబాటుకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో అనేక రకాలైన బీసీ ఉద్యమాల ఫలితంగా కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ ప్రజలందరికీ హామీ ఇచ్చిన మేరకు ఈ రాష్ట్రంలోని బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో 9 ను తీసుకొచ్చారు . అగ్రవర్ణాలైనా రెడ్డి జాగృతి పేరుతో బీసీలకు రిజర్వేషన్ల కల్పిస్తు ఇచ్చిన జీవోకు వ్యతిరేకంగా హైకోర్టుకు వెళ్లడం జరిగిందని హైకోర్టులో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లు ఆపుతూ స్థానిక సంస్థల ఎన్నికలపై స్టే ఇచ్చిందని తెలిపారు . దేశవ్యాప్తంగా 10% కూడా లేని అగ్రవర్ణాలకు ఈడబ్ల్యుసి రిజర్వేషన్ల పేరుతో అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 55 నుండి 60 శాతంగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కూడా వ్యతిరేకించడం బాధాకరమైన విషయము. ఇకనైనా బీసీలకు దక్కాల్సిన 42



శాతం రిజర్వేషన్ల కోసం తమిళనాడు రాష్ట్రం లో మాదిరిగానే రాజ్యాంగం లోని ఆర్టికల్ 9 వ షెడ్యూల్ లో పొందు పరిచి పార్లమెంట్ లో బిల్ ఆమోదం పొందే విధంగా రాష్ట్రం లో అన్ని రాజకీయ పార్టీలు కృషి చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల కు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పై రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ , తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు ,బీసీ సంఘాల నాయకులు గజెల్లి వెంకటయ్య, సంఘం నాయకులు చెలిమెల అంజయ్య, అంకం సతీష్, జె శ్రీనివాస్, చంద్రగిరి చంద్రమౌళి, కే బిక్షపతి, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

- కస్తూరిబా,మోడల్ విద్యార్థులకి సరుకులు పంపించాలి
- పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్

**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 12 (జనంసాక్షి):** కస్తూరిబా, మోడల్ స్కూల్, గురుకులాల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, హాస్టల్ విద్యార్థులకి వెంటనే సరుకులు పంపించాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో మార్ఫ్ భవన్‌లో పిడిఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడు తూ.. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి మోడల్ స్కూల్, కస్తూరిబా, గురుకులాల హాస్టల్లో బిల్లులు పెండింగ్ లో ఉండడం వల్ల కాంట్రాక్టర్లు సరుకులు పంపించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నా రు. హాస్టల్లో భోజనాలు పెట్టలేక ఎస్ ఓ ప్రిన్సిపాల్ విద్యార్థులని ఇంటికి పంపిస్తున్నారు. ఎంతోమంది విద్యార్థులు దూర ప్రాంతం నుండి వచ్చి హాస్టల్లో ఉంటూ చదువుతున్నప్పటికీ ఇంటికి పంపిస్తే వారి పరిస్థితి ఏమిటి అని ప్రశ్నిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు . తక్షణమే ప్రభుత్వం దీనిపై స్పందించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు సరుకులు పంపించి న్యాయం చేయాలని




డిమాండ్ చేశారు .లేనియెడల పిడిఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహించి విద్యార్థులకు రావాల్సిన మెస్ బిల్లులు సరుకులు పంపించే వరకు ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో పి డిఎస్‌యు జిల్లా నాయకులు కార్తీక్, వంశీ, అంజి పాల్గొన్నారు.

## డిజిటల్ విద్యపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం

- వరంగల్ డీఈవో రంగయ్య నాయుడు



**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 12 (జనంసాక్షి) :** విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానంలో పరిపూర్ణులను చేసేందుకు పాఠశాల విద్యాశాఖ" ఏ బుక్ఆన్ డిజిటల్ లెర్నింగ్" అనే కొత్త పాఠ్యాం శానికి శ్రీకారం చుడుతుంది. ఇందులో భాగంగా 6 నుండి 9 తరగతులు చదువు తున్న విద్యార్థుల కు ఇది ప్రవేశపెట్టనుంది. ఈ పాఠ్యాంశాలను సమర్థవం తంగా బోధించే దుకు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో దివి. 14 నుండి 16 వరకు మూడు రోజులు ఏబుక్ఆన్ డిజిటల్ లెర్నింగ్ అనే అంశంపై 6 నుండి 9వ తరగతిలో బోధించే స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ , గణిత శాస్త్రం ఉపాధ్యాయులు ప్రభుత్వ, స్థానిక సంస్థల, తెలంగాణ రెసిడెన్షియల్ సొసైటీ పాఠశాల లు మరియు కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొనాలని జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు తెలిపారు. పై శిక్షణలో ఉపాధ్యాయులందరూ మండలాల వారిగా నర్సంపేటలోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాల , జయముకి ఇంజనీరింగ్ కళాశాలలో హాజరు కావాలని అన్నారు. బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో హాజరయ్యే మండలాల ఉపాధ్యాయుల వివరాలు. రాయ పర్తి సం గం , వర్ధన్నపేట , వరంగల్ , ఖిలా వరంగల్ , జయముకి ఇంజనీరింగ్ కళా శాలలో క్రింది మండలాల కు చెందిన ఉపాధ్యాయులు హాజరు కావలెను. గీసుకొండ , దుగ్గొండి ,నర్సంపేట , చెన్నారావుపేట్ , ఖానాపూర్ , నెక్కొండ , పర్వత ఉపాధ్యాయు లు వీలై తే సొంత లాప్టాప్స్ కానీ ట్యాబ్ కానీ మరియు ఇటీవల విద్యాశాఖచే అంద జేయబ డిన ఏబుక్ఆన్ డిజిటల్ ఆర్‌ని అనే మోడల్స్ వెంట తెచ్చుకోవాలని డీఈవో వివరించారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శ

**మహదేవపూర్ అక్టోబర్ 12 (జనంసాక్షి):** అన్నారం గ్రామం కొమురం భీం కాలనీకి చెంది న ములుకల్ల రాజిరెడ్డి. ఇటీవలే మరణించగా ఆదివారం రోజున దశదినకర్మ కార్యక్ర మంలో కొమురం భీమ్ కాలనీకి చెందిన యువకులు పాల్గొని మృతిని చిత్రపటానికి పూలువేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమవంతుసహాయం చేయడం జరిగి ందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ. మీ కుటుంబానికి ఎల్లప్పుడు తోడుగా ఉంటామని ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి గెలవడం ఖాయం

**నల్లబెల్లి, అక్టోబర్ 12 (జనంసాక్షి):** స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి గెలవ డం ఖాయమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. రంగాపురం, నందిగామ ఎంపీటీసీ స్థాయి ఎన్నికల సన్నా హక సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి రాణా ప్రతాప్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని స్థానాల నుండి పోటీ చేస్తున్నామని ప్రకటించారు. ప్రతి అభ్యర్థి గెలిచే విధంగా కార్యకర్తలు, నాయకులు కృషి చెయ్యాలన్నారు. మండలంలో అత్యధిక స్థానాలను గెలుచుకొని బిజెపి సత్తా చాటాలన్నారు. కేంద్ర ప్రభు త్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉన్నదని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడంలో రేవంత్ సర్కారు విఫలం చెందిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వి, జిల్లా నాయకు లు వనపర్తి మల్లయ్య, బచ్చు వెంకటేశ్వరరావు, ఒల్లె పర్వతాలు, మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, గుగులోత్ తిరుపతి, ఉపాధ్యక్షుడు గుర్రపు నరేష్, కోశాధికారి మనోహర్, కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ నాయకుని జన్మదిన వేడుకలు



**బెల్లంపల్లి, అక్టోబర్ 12, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో ఆది వారం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బామాండ్లపల్లి భరత్ జన్మదిన వేడుకలు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా కారుకూరి రాంచందర్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకో వాలన్నారు. దినదినాభివృద్ధి చెంది ప్రజాప్రతినిధిగా ఎన్నికై ప్రజాసే వకు అంకితం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమం లో టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, ఉమ్మడి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ తొంగల మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి జాడి మహేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముత్తె భూమన్న, దూడ మహేష్, ముక్త రాజన్న, దర్శీ సత్యనారా యణ, ముత్యం మురళి, ఆగిడి భీమరాజు, అడ్వకేట్ కనుకుంట్ల రాజేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ వర్మ, మండల ప్రెసిడెంట్ భామండ్ల రాకేష్, పాల్గొన్నారు.

## ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ



**నెరడిగొండ అక్టోబర్12 (జనంసాక్షి):** ఓటు చోరీతోనే కేంద్రంలో బీజే పీ అధికారందక్కించుకొంటుందని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇం చార్జి ఆడే గజేందర్ పేర్కొన్నారు.ఆదివారం రోజున మండల కేంద్రం లోని క్యాంప్ కార్యాలయంలో ఏఐసీసీ పిలుపు మేరకు ఓట్ చోరీకి కాంగ్రెస్ నాయకులు నిరసిస్తూ సంతకాల సేకరణ ప్రచార కార్యక్ర మాన్ని ఆడే గజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ఓటు చోరీని ప్రజలకు స్పష్టంగా వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఓటుచోరీని ఆపి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యా ప్తంగా ఓటు సంతకాల సేకరణ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమతమ డిక్లరేషన్ను సంతకాల ద్వారా తెలియజేయాలన్నారు. ప్రజలను సైతం చైతన్యపరిచి ఈ ఓటు చోరీపై సంతకాలను సేకరిం చాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికల నిర్వహించాలి

**బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు చిల్ల రామకృష్ణ**



**దంతాలపల్లి, అక్టోబర్ 12 (జనంసాక్షి):** న్యాయ సమీక్షకు నిలువదని తెలిసే కాం గ్రెస్ ప్రభుత్వం జీవో 9 జారీ చేసి బీసీలకు తీరని ద్రోహం చేసిందని,కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికల నిర్వ హించాలని బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు చిల్ల రామ కృష్ణ డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో 9తో నాటకం ఆడుతూ చెల్లని జీవో ఇచ్చి,డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుంటె బీసీ కులాలు తిరగబడతారని, కాంగ్రెస్ ప్రభు త్వాన్ని కుల్చుతారని హెచ్చరించారు.బీసీ బిడ్డల నోటికాడి బుక్కను గుంచుకోవద్దని, బీసీ రిజర్వేషన్లతో నయవంచన చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఎన్నికల్లో 6 గ్యారెంటీలతో ఒకసారి మోసం చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందడానికి బీసీ రిజర్వేషన్లతో మరోసారి మోసం చేశారని వారు అన్నారు.

# కురుమ కులస్తుడు ఏకగ్రీవ ఎన్నిక

## రైట్ అప్ బిక్షపతి



**నర్సంపేట అక్టోబర్ 12 ( జనం సాక్షి)** కురుమ కులరక్షేమ సంఘం డివిజన్ స్థాయి ఎన్నికలను నర్సంపేట డివిజన్ లో కార్యాలయం వద్ద నిర్వహించడం జరిగింది నర్సంపేట కురుమ సంఘం డివిజన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా బుడగొండ బిక్షపతి కురుమ గౌరవ అధ్యక్షులుగా కోరే సుధాకర్ కురుమ ప్రధాన కార్యదర్శిగా కంకల రాజు కురుమ ఉపాధ్యక్షులుగా పోతరాజు బాబు కురుమ అమ్మ రాజేష్ కురుమ కోరే రాము కురుమ సహాయ కార్యదర్శిగా మొర్రి సంతోష్ కురుమ కోశాధికారిగా కంచు రాజు కురుమ ముఖ్య సలహాదారులుగా అమ్మ రాజు కురుమ కొమ్మ కిరణ్ కురుమ అమ్మ ఓదెల కురుమ అమ్మ కిరణ్ కుమార్ కురుమ మరియు కార్యవర్గ సభ్యులుగా నరీగే ప్రవీణ్ కురుమ కోరే రాజేష్ పోతరాజు లింగన్న కురుమ బుడిగొండ కుమారస్వామి కురుమ కడారి బీరయ్య కురుమ గణకులుగా అల్లి రవి కురుమ. ఎన్నుకోవడం జరిగింది ఇట్టి ఎన్నికకు ఎలక్షన్ అధికారులుగా అమ్మ రాజు కురుమ కాలే కుమారస్వామి కురుమ వ్యవహరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కురుమ కుల మండల అధ్యక్షులు కార్యదర్శులు కురుమ కుల సభ్యులు పాల్గొనడం జరిగింది

# మీడియన్‌లలో పచ్చదనం పెంపొందించేలా చర్యలు

## అదాలత్ సుబేదారి ప్రాంతాల్లో మీడియన్ ల పరిశీలన




**వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 12(జనంసాక్షి):** మీడియన్ లలో పచ్చదనం పెంపొందించేలా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.ఆదివారం హన్మకొండ పరిధి అదాలత్ సుబేదారి ప్రాంతాల్లో మేయర్ క్షేత్ర స్థాయిలో లో మీడియన్ లను పరిశీలించి సమర్ధవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగరాన్ని పచ్చదనం పరిచేలా చర్యలు చేపట్టాలని ప్రధాన రోడ్ల మధ్యలో ఉండే మీడియన్ ల పై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం గ్రీనరీ ఉండేలా చూడాలని పచ్చదనం కోసం గ్రీన్ బడ్జెట్ పేరిట 10% నిధులు వెచ్చిస్తున్నామని ఇందులో భాగం గా నర్సరీ లలో మొక్కలను పెంచడం తో పాటు వన మహోత్సవం లో భాగం గా మొక్కలను కూడా అందజేస్తున్నట్లు మేయర్ తెలిపారు.ఈ సందర్భం గా శానిటేషన్ తీరు ను పరిశీలించి సమర్ధవంతం గా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో హార్టికల్టర్ అధికారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎల్లవేళల అండగా ఉంటా

## కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిరా



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 12 ( జనం సాక్షి ) :** ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్త కుటుంబానికి, మృతుల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ సింగ పురం ఇందిరా అన్నారు. ఇటీవల స్టేషన్ ఘన్పూర్ పట్టణకేంద్రంలోని ఎస్సీ కాలనీచెందిన రడపాక సునీత ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసు కొన్న సింగపురం ఇందిరా ఆదివారం మృతురాలి కుటుంబాన్ని ఫోన్లో పరామర్శించి, వారి కుటుంబాలకు ప్రగడ సానుభూతి తెలియజేశారు. అనంతరం కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని కార్యకర్తలతో అందజేశా రు. మృతురాలి కుటుంబ సభ్యులుఎవరు అధైర్యపడ వద్దని భరోసా కల్పించారు.మృతురాలి కుటుంబానికి ఎల్ల వేళలా అండదండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రడపాక సుధాకర్, రడపాక లింగయ్య, మాతాంగి కుమార్,మాడపాక శేఖర్,సింగపురంప్రతిష్, సింగపురం ప్రవీణ్,సింగపురం కిట్టు,సింగపురం బాబు, సింగపురం వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం: రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట. అక్టోబర్ 12 ( జనం సాక్షి)**నర్సంపేట నియోజకవర్గం,నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ ఆధ్వర్యంలో రంగాపురం ఎంపిటిసి స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిధిలుగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. పాల్గొని మాట్లాడుతూ....స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ తరఫున అన్ని స్థానాల్లో పోటీ చేసి అభ్యర్థులను గెలిపించుకుంటామని ఆయన పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గడపగడపకు తీసుకెళుతూ కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుటలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని హైకోర్టు స్టే విధించడం ద్వారా మరోసారి నిరోపితమైందన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరాబాదరాగా చెల్లని జీవో తెచ్చి తామేదో బీసీ సామాజికవర్గాన్ని ఉద్ధరిస్తున్నట్టు షో చేసి చట్టం ముందు బోర్లా పడిందని అన్నారు.రిజర్వేషన్ల పేరుతో బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరుపున అత్యధిక స్థానాల్లో బీసీలకు అవకాశం కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పృధ్వి, జిల్లా నాయకులు వనపర్తి మల్లయ్య,బచ్చు వెంకటేశ్వర్ రావు,వల్లే పర్వతాలు, మండల ప్రధాన కార్యదర్శిలు ఈర్ల నాగరాజు,గుగులోతు తిరుపతి,ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్,కార్యదర్శి మర్రి నాగరాజు,కోశాధికారి మురికి మనోహర్, మండల నాయకులు ఓరుగంటి రాజు,ములుక రాజేష్, నాగిరెడ్డి రాజిరెడ్డి,కౌడగాని రాజేందర్,తిమ్మాపురం శివ, జంగిలి పద్మ,బూత్ అధ్యక్షులు బల్ల రాజు,చెట్టుపెల్లి విజేందర్, కంచె రవి, భూక్య రాజేంద్రప్రసాద్. తో పాటు కార్యకర్తలు నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి భావ ప్రకటన స్వేచ్ఛ పై జరిగిన దాడి




**వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 12(జనంసాక్షి):** భారత ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్ట్ శక్తులు చేసిన దాడి అని సిపిఐ ఎంఎల్ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం శ్రీనివాస్ అన్నారు.ఈరోజు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ , గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన, సదస్సు జరిగింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి అంతరిస్తున్న ప్రజాస్వామిక హక్కులు అనే అంశంపై నగరంలోని ఎల్బీనగర్ లో జరిగిన సదస్సులో ఎం శ్రీనివాస్ ప్రసంగించారు.ఇటీవల సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడి గురించి మాట్లాడుతూ రాజ్యాంగ ,ప్రజాస్వామిక వ్యవస్థలపై జరిగినదాడిగా ఆయన అభివర్ణించారు, భావ ప్రకటన, భిన్న అభిప్రాయం తెలియజేసే హక్కు రాజ్యాంగాన్ని కాపాడే ప్రధాన న్యాయమూర్తికి లేని స్థితి దేశంలో ఏర్పడిందన్నారు.పార్లమెంటును ఉపయోగించుకొని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న రాజ్యాంగ వ్యతిరేక, బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు విధానాల అమలు కొరకు జరిగిన దాడుల పరంపరలోనే ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిగా చూడాలి అన్నారు .మోడీ ప్రభుత్వానికి రాజ్యాంగం పట్ల విశ్వాసం లేదని తన పరిపాలనలో ప్రజాస్వామ్య వ్యతిరేకమైనటువంటి తిరోగమన బ్రాహ్మణీయ పాలను ఏర్పాటు చేయుటకు అన్ని వ్యవస్థలలో తమ అనుకూల ఫాసిస్టు శక్తులను నియమించుకున్నదని అన్నారు. హక్కులను కాపాడుకొనుటకు ప్రజాతంత్ర ఉద్యమకారులు మేధావులు వివిధ, వర్గాల ప్రజానీకం ఐక్య ఉద్యమాలు చేయడమే మార్గం అన్నారు.ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా, కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అధికార ప్రతినిధి గంగుల దయాకర్ ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గట్టి కృష్ణ, జిల్లా అధ్యక్షులు జక్కుల తిరుపతి, నాయకులు భోగి సారంగపాణి, ఐఎఫ్టియు నాయకులు బరిగల కుమార్, ప్రదీప్, గుగులోతు సమ్మయ్య, పీ డి ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, బండి కుమార్ లతోపాటు పార్టీ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం వాకార్స్ నూతన కార్యవర్గం ఎన్నిక



**గూడూరు, అక్టోబర్12 (జనంసాక్షి ):** అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం గూడూరు మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ముయ్యాబో యిన వెంకన్న,ప్రధాన కార్యదర్శిగా ముక్తవరం సత్యనారా యణ, కోశాధికారి బత్తుల శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా మండల వెంకటేశ్వర్లు,ఊకె లక్ష్మయ్య,సహాయ కార్యదర్శిగా నూనావత్ వీరన్న,క్రీడా కార్యదర్శి పెనుక ప్రభాకర్,ప్రచార కార్యదర్శిగా వాంకుడోత్ గోపీనాథ్ ను ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా ఎండి ఖాసీం,వాంకుడోత్ కొమ్మాలు,గౌరవ సలహాదారులు గాకన్న వెంకటేశ్వర్లు,సంగెపుస్వామి,బీరం వెంకట్ రెడ్డి, అయిల బోయిన వీరయ్య, బుర్రి కొమురయ్య ,బట్టు సారయ్య, ముం జాల పూర్ణచందర్,పేరాల రాము,కార్యవర్గ సభ్యులు గాగజ్జి మల్లయ్య,వడ్డూరి రాజలింగాచారి ,సయ్యద్ కరీం, సిహెచ్ దేవేందర్రావు,బెజ్జం రమేష్,మడిపెద్ది భాస్కర్ ఎన్నుకు న్నట్లు తెలిపారు.

# పివి నగర్‌లో ఉచిత కంటి పరీక్ష క్యాంపు



**మల్హార్,అక్టోబర్12(జనంసాక్షి)** మండలములోని కొయ్యూరు గ్రామము పీవీనగర్ లో శరత్ మ్యాక్సి విజన్ కంటి ఆసుపత్రి వారు కొయ్యూర్ యూత్ ఆధ్వర్యంలో పీవీ నగర్ లోని గ్రామస్తులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ క్యాంపు ద్వారా ఉచిత కంటి పొరల ఆపరేషన్ చేయించుకునే వారిని గుర్తించి పొరలను తొలగించుకోవాలని సూచించారు.కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారికి కంటి పరిక్షలు చేసి అద్దాలను వాడాలని తెలిపారు.కంటి చూపు పూర్తిగా మందగించిన వారికి ఉచిత కంటి ఆపరేషన్ చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జంగ బాపు, కండెల స్వామి, జంగ నారాయణ, మాజీ వార్డు సభ్యురాలు ముంజం శిరీష, బొడ్డు మహేందర్, బొడ్డు రమేష్, కొయ్యూర్ గ్రామ యువత శశి, సర్జన్, రాధాకృష్ణ, వార్డు మెంబర్ రామ్, దేవేందర్, శ్యామ్, లక్ష్మణ్, శివ, జయంత్, కిక్ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం వాలంటీర్లు కృషి చేయాలి

**ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్**

**తొర్రూరు , అక్టోబర్ 12 (జనంసాక్షి):** ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ అన్నారు.తొర్రూరు మున్సిపాలిటీలోని దుబ్బ తండలో జిల్లా కేంద్రంలో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం 2వ రోజు ఆదివారం యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. యాదలక్ష్మి వాలంటీర్లకు యోగా సాధన ప్రాముఖ్యతను వివరించారు. 50 మంది వాలంటర్లు ఉత్సాహంగా పాల్గొని ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలిద్దాం- పచ్చదనాన్ని పెంచుదాం, ప్లాస్టిక్ భూతం- ప్రాణాలు ఖతం, ప్లాస్టిక్ వద్దు- కాటన్ ము, ప్లాస్టిక్ నిషేధం- పర్యావరణాన్ని రక్షిద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా మన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శక్తులను సమతుల్యం చేస్తుందని,ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగ సాధనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రకృతి మనకు ఇచ్చిన వరమని, అయితే మన అలవాట్ల కారణంగా భూమి ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోవడం వల్ల భూమిని, జలాలను, జంతువులను నాశనం చేస్తున్నాయని అన్నారు. సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి




పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం వస్త్ర సంచులు, జ్యూట్ బ్యాగ్స్ లేదా గాజు పదార్థాలు ఉపయోగించడం అలవాటు చేసుకోవాలని,ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించడంపై వాలంటీర్లు అవగాహన పెంపొందించుకొని, ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రజిని, సమత డిగ్రీ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ తండా హరీష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఝాన్సీ, నవ్య, అఖిల, త్రిష, మౌనిక, ప్రవంతి, దివ్య పాల్గొన్నారు.

# పిఆర్టియుటిఎస్ జిల్లా సర్వసభ్య సమావేశం




**నస్పూర్ (జనంసాక్షి):** పిఆర్టియుటిఎస్ జిల్లా సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షుడు కొట్టె శంకర్,ప్రధాన కార్యదర్శి బచ్చు మోహన్ రావు అధ్యక్షతనా రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొనగా ఆదివారం ఎం.ఎం.గార్డెన్లో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిజిహెచ్ఎం స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు ఇప్పించిన ఘనత పిఆర్టియుది అని,గురుకుల టైం టేబుల్ త్వరలో మార్పు ,పెండింగ్ డిఎలను త్వరలోనే చెల్లించేలా నెలకు 700 కోట్లు,జేఏసీద్వారా ఎంప్లాయిమెంట్ హెల్త్ స్కీమును త్వరలోనే అమలయ్యేలా,ఉపాధ్యాయులు తప్పనిసరిగా టెట్ రాయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేత సుప్రీంకోర్టులో టెట్ రాయడం లో మినహాయింపు ఇచ్చేలా కేస్ వేయించమన్నారు. అనంతరం ఇటీవల పదోన్నతి పొందిన మంచిర్యాల జిల్లాలోని మండలాల్లోని 77మంది పిజిహెచ్ఎం,స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంగ మహేందర్ రెడ్డి, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు ఏ శ్రీనివాసరావు,రాష్ట్ర అసోసియేట్ సభ్యులు ఎంవీఎస్ ప్రసాద్,సాంబమూర్తి,కే సత్యనారాయణ,జిల్లా అసోసియేషన్ సభ్యులు దేవసాని కుమారస్వామి,రమణారెడ్డి,రాజన్న లతోపాటు లతో వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో పల్స్ పోలియో విజయవంతం



**ఆత్మకూరు, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. స్టేట్ అబ్జర్వేర్ శ్రీనివాస్ అకస్మాత్తుగా కొన్ని కేంద్రాలను తనిఖీ చేశారు. ఐ రిస్క్ ఏరియాలో పిల్లలకి టీకాలు వేశారో లేదో అని తనిఖీ చేశారు.ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పనితీరును పరిశీలించారు. పోలింగ్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఐదేళ్ల లోపు పిల్లలకు చుక్కలు వేయించుకోవాలన్నారు. ఆత్మకూర్ మండల కేంద్రంలో ఐదు సంవత్సరాలోపు పిల్లలకు పోలియో చుక్కలు ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు వెయ్యడం జరిగింది.మండల వైద్యశాఖ అధికారి డా:కె. స్పందన తెలిపారు.పల్స్ పోలియో ప్రశాంతంగా ముగిసింది. రెండు రోజులు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయించుకొని పిల్లలకు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు వేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ సూపర్వైజర్ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు ఏడబ్ల్యూటిఎస్ పాల్గొన్నారు.

# క్రూయిజర్ అసోసియేషన్ అధ్యక్షుడుగా సారంగపాణి



**పాలకుర్తి, అక్టోబరు 12(జనంసాక్షి):** పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి క్రూయిజర్ అసోసియేషన్ అధ్యక్షుడుగా పాలకుర్తికి చెందిన మార్గం సారంగపాణి ఆదివారం ఎన్నికయ్యాడు. మండల కేంద్రంలో ఆ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షుడుగా దుగ్యాల సుమన్ రావు, ఉపాధ్యక్షుడుగా బెల్లపూరి యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా భూక్యా మల్లేష్, సహాయ కార్యదర్శిగా పూజారి వెంకటేష్, కోశాధికారిగా గోనె రాజ్కుమార్, సలహా కమిటీ సభ్యులుగా నీరటి మధు, వంగ వెంకన్న, బుర్రి వెంకన్న, కొనకటి సోమన్న, ఎం. సైదులు. ఆకుల అశోక్, కొమ్ము యాకన్న, అంబటి సోమేష్ ఎన్నికయ్యారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేసిన ఇల్లందుల రాజనారాయణ



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 12 (జనంసాక్షి) :** స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీ లో రడపాక సునీత అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంజరిగింది.విషయంతెలుసుకున్న మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమారుడు ఇల్లందుల రాజనారాయణ ఆదివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించడంజరిగింది.ఈకార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ సింగపురం రమేష్ కుమార్,నీరటి రత్నా కర్,మాతంగి అశోక్, మాతంగి కుమార్, మారపెల్లి ప్రసాద్,గట్టు మురళి,సింగపురం నున్ను, రడపాక లింగయ్య, రడపాక సుధాకర్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని ఓ యువకుడు మృతి



**పెద్దవంగర అక్టోబర్ 12(జనంసాక్షి):** ఉరివేసుకొని ఓ యువకుడు మృతి చెంది న సంఘటన మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండల కేంద్రంలో శని వారం జరిగింది. స్థానిక ఏ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రా నికి గ్రామానికి చెందిన పొర్ల సతీష్ (28) కూలి పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. మద్యానికి బానిసై అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బం దుల వల్ల ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నా డు మృతునికి ఇద్దరు కూతురు, వర్షిత, హర్షిత, అతని భార్య మమత, తండ్రి పోర్ల శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్సై తెలిపారు.

# కాంగ్రెస్‌ను బలీయ శక్తిగా నిలపాలి

**పాలకుర్తి, అక్టోబర్ 12(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీని బలీయ శక్తిగా నిలపాలని ఏఐసీసీ పరిశీలకుడు దేబాసిస్ పట్నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన దేబాసిస్ పట్నాయక్ మాట్లాడుతూ అటు దేశంలోను ఇటు రాష్ట్రంలోను కాంగ్రెస్ పార్టీ బలీయమైన శక్తిగా ఎదిగేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నాయకుడు కార్యకర్త నుంచే ఎదుగుతాడని అభిప్రాయపడ్డారు. నాయకత్వ లక్షణాలు గల నాయకుడిని ఎన్నిక చేసేది కూడా కార్యకర్తలేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో సంస్థాగతంగా జరిగే ఎన్నికలు ప్రజాస్వామ్య యుతంగా నిర్వహిస్తారని అన్నారు. పీసీసీ పరిశీలకుడు షాద్నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పోటీలో ఉన్న దరఖాస్తులను పీసీసీ పరిశీలించి ఏఐసీసీకి పంపిస్తుందన్నారు. పాలకుర్తి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కూడా పోటీలో ఉండేందుకు దరఖాస్తును ఏఐసీసీ పరిశీలకులకు అందచేశారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల నుంచే నాయకుడుగా ఎదగడానికి కాంగ్రెస్ పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతీ కార్యకర్త కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి. డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ, రా పాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు, వీరమనేని యాకాంతరావు ఉన్నారు.



# బీసీ సంక్షేమ సంఘం పాపయ్యపేట గ్రామ కమిటీ ఎన్నిక

- **అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మేడి సాయికృష్ణ గౌడ్, కందాళ వెంకటేశ్వర్లు...**

**చెన్నారావుపేట, అక్టోబర్ 12 (జనంసాక్షి):** మండలంలోని పాపయ్యపేట గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షులు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామిల సమక్షంలో చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మేడి సాయికృష్ణ గౌడ్, ఉపాధ్యక్షుడిగా చెన్నూరి స్వామి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా కందాళ వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారులుగా గుర్రం రవి, కోశాధికారిగా మేడి సంతోష్ గౌడ్, కార్యదర్శిగా ఎర వెంకటేశ్వర్లులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడి ప్రభాకర్, కత్తి స్వామి, తాళ్ళ సమ్మయ్య, బుడిగె నాగయ్య, లింగాల రాంమల్లు, ఉప్పరి స్వామి, బుడిగె వెంకన్న, చీనూరి బిక్షపతి, మీరాల కుమారస్వామి, మొర్రి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి

స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 12 (జనంసాక్షి) : మండలంలోని సముద్రాల గ్రామములో ఎస్సీ కంపోనెం ట్ ఫండ్స్ (సిఆర్ఆర్ఎస్సిపి) నుండి చేరిపెల్లి వాడలో సీసీ రోడ్డు పనులను మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇను గాల వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యొక్క రోడ్డు పనులు 10లక్షల నిధులతో పనులు చేపట్టడం జరిగిం దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామాల అభివృ ద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనుగాల. వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు గుండె విమలనర్సయ్య, తాటికొండ కుమారస్వామి, నేరెళ్ల రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాస్కుల కిరణ్, సొసై టీ డైరెక్టర్ చల్ల సత్తిరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాస్కుల జీతేందర్, గుండె అనిల్, కత్తుల రవి, సత్యనారా యణ, వీరగోని సత్తయ్య, చేరిపెల్లి రమేష్, కత్తుల యాకయ్య, చేరిపెల్లి శేఖర్, చేరిపెల్లినాగరాజు, చేరిపెల్లి రాజయ్య పాల్గొన్నారు.

# వికలాంగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోండి

- వృద్ధులకు వితంతుల వికలాంగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకో రేవంత్ రెడ్డి
- ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ మంద యాకమల్లు మాదిగ



**తొర్రూరు, అక్టోబర్ 12 (జనం సాక్షి) :** తొర్రూరుపట్టణ కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తొర్రూర్ పూర్వపాలక కార్యాలయం తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ వినత పత్రం అందజేయడం జరిగినది తర్వాత.తొర్రూర్ మండలం అధ్యక్షులు జిల్లా ఉపేందర్ మాదిగ, ఎమ్మార్పీస్సా డివిజన్ ఇంచార్జ్ మంద.యాకమల్లు మాదిగ సంయుక్తంగా మాట్లాడుతూ. వికలాంగులకు వృద్ధులకు ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న వికలాంగులకు వృద్ధులకు ఒంటరి మహిళలకు ఎన్నికల హామీ ప్రకారం 3000 నుంచి 6000 వరకు 2000 నుంచి 4000 వరకు తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఎన్నికల హామీ ప్రకారం అన్ని రకాల ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి నాలుగు శాతం బ్యాక్లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలి ఆర్టీసీ వ్యాపారంలో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలి అన్ని ప్రభుత్వ కమిషన్లో లో, బోర్డులలో నామినేటెడ్ హోదాలలో అనుభవజ్ఞులైన వికలాంగులను సభ్యులుగా నియమించాలి ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నా. విహెచ్పీఎస్ జిల్లా మండల నాయకులు వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా మహిళా అధ్యక్షురాలు తక్కలపల్లి మంజుల తొర్రూర్ మండల్ విహెచ్పీఎస్ గుగులోతు మంగమ్మ పంతులు సోమ్లా నాయక్ రామ్ రెడ్డి యాదమ్మ పుణ్య కిషన్ క్యాకమ్మ తక్కలపల్లి సమ్మయ్య ధర్మ విష్ణు ఎండి ఇబ్రహీం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో నేడు ప్రజావాణి కార్యక్రమం..



**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 12 (జనం సాక్షి):** వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో నేడు (సోమవారం) ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ లోని సమావేశపు మందిరంలో ఉదయం 10.30 గంటలకు జరిగే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల వచ్చే ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీలను స్వీకరించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.



## కస్తూర్బా విద్యార్థులకు ట్రంకు బాక్స్ ల పంపిణీ

**పాలకుర్తి, అక్టోబరు 12 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యార్థులకు మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ట్రంకు బాక్స్ లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపకుడు గంటా రవీందర్ మాట్లాడుతూ జవహర్లాల్ జాతీయ టెక్నికల్ ఇనిస్టిట్యూట్ బాధ్యులు పాలకుర్తిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు 250 ట్రంకు బాక్సు పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని కస్తూర్బాగాంధీ పాఠశాలలకు కూడా ట్రంకు బాక్సు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కల్నల్ బిక్షపతి, రాంరెడ్డి. తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష రేసులో మధువంశీకృష్ణ



**చిట్యాల అక్టోబర్ 12 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ తెలిపారు. జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తల ఆకాంక్షలకు, అభిప్రాయాలకు న్యాయం చేయాలని, పార్టీ బలోపేతానికి నిస్వార్థంగా కృషి చేయాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మండలంలోని చింతకుంట రామయ్య పల్లి గ్రామానికి చెందిన నేను జిల్లా కాంగ్రెస్ పార్టీలో 2021 లో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులుగా పనిచేసి పార్టీకి సేవలందించే క్రమంలో నన్ను గుర్తించిన పార్టీ నాకు భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించడం జరిగింది.ప్రతిపక్షాలు నాపై చాలా కేసులు పెట్టాయి. మా పార్టీ జెండా పట్టుకున్న పార్టీ కార్యకర్తలకు నేను మద్దతుగా నిలిచాను.ఇవిధంగా పార్టీలో వివిధ స్థాయిలలో పనిచేసిన అనుభవం కలిగి ఉన్నానని తెలిపారు.పార్టీ సిద్ధాంతాల పట్ల నాకు గాఢమైన నమ్మకం ఉందని తెలిపారు.పార్టీని గ్రామ స్థాయిలో నుండి జిల్లా స్థాయివరకు మరింత బలోపేతం చేసి, యువత, మహిళలు, కార్మికులు, రైతులు సహా అన్ని వర్గాలను పార్టీలో చేర్చడం ద్వారా మళ్ళీ కాంగ్రెస్ ప్రభావాన్ని నెలకొల్పేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేయాలనే నా అభ్యర్థిత్వాన్ని ప్రజాస్వామ్యపరంగా పరిశీలించి, తగిన మద్దతును ఇవ్వాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధువంశీకృష్ణ పేర్కొన్నారు.

## పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా గటిక విజయ్ కుమార్



**నెక్కొండ (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం నూతన అధ్యక్షునిగా వరంగల్ జిల్లా నెక్కొండ కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ గటిక విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పెరిక సంఘం సర్వసభ్య సమావేశం కోకాపేటలోని పెరిక కుల ఆత్మగౌరవ భవనంలో ఆదివారం ఘనంగా జరిగింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు డాక్టర్ విజయ్ కుమార్ ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. విజయ్ కుమార్ గతంలో తెలంగాణ సీఎం పీఆర్వోగా పనిచేయడంతోపాటు, వివిధ ఛానళ్లు, న్యూస్ పేపర్లలో జర్నలిస్టుగా పనిచేశారు. ప్రస్తుతం ఐ న్యూస్ ఛానల్ డైరెక్టర్ గా కొనసాగుతున్నారు. పెరిక కుల ఆత్మగౌరవ భవన కమిటీ చైర్మన్ గా సుందరి భాస్కర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ ముదినేని వీరయ్య, మాజీ ఎమ్మెల్యేలు శ్రీరాం భద్రయ్య, బండి పుల్లయ్య, సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు మద్దా లింగయ్య, దాసరి మల్లేశం, శ్రీరామ్ దయానంద్, నాయకులు చుంచు ఉషన్న తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితురాలికి సాయం



**తొర్రుర్,12 అక్టోబర్ (జనం సాక్షి) :** తొర్రుర్ మండలంలోని చెర్లపాలెం పాఠశాలలో 1999-2000విద్యాసంవత్సరం కి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం దసరా ముందు సెప్టెంబర్ 28 వ తేదీన జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో తన మిత్రురాలు అయిన ఫతేపురం గ్రామానికి చెందిన నల మాస మునిత గురించి వారి యొక్క ఆర్థిక స్థితిగతుకులు తెలుసుకొని వారిభర్త ఇనుగుర్తి గ్రామానికి నాల్లం సంపత్ కి అకస్మాత్తుగా తన రెండు కాళ్ళు నడవలేని పరిస్థితి,వీరి మొదటి కూతురు కొన్ని అనారోగ్య కారణాల వలన మరణించిన విషయం తెలుసుకుని అక్టోబర్ 12 వ తేదీన తనతో పాటు చదువుకున్న మిత్రురాలికి ఎదో ఒక సహాయం చేయాలి అని సంకల్పం తో 34 సభ్యులతో 25000 రూపాయలు, వీటితో పాటు చీకటాయపాలెం గ్రామానికి చెందిన పల్లె సుమన్ గౌడ్ మునిత యొక్క హృదయ విదారక సంఘటన ని చూసి చలించి పోయి అప్పటికి అప్పుడు ఆ బాధిత కుటుంబానికి 30000 రూపాయలు అందించారు,ఈ సంకల్పం ఈ ఒక్క మునిత కె కాకుండా మిగతా మిత్రుల లో కూడా 48 మంది లో ఎవరికి శుభకార్యం అయిన,బాధ ఉన్న మేముఉన్నాము అనే భరోసా ఇచ్చే ఉత్తమ స్నేహితులు దొరకడం సమాజానికి ఒక ఆదర్శం ,ఈ10 వ తరగతి పూర్వ విద్యార్థులు ఇలాంటి మహత్తరమైన కార్యమును దిగ్విజయంగా పూర్తి చేస్తున్నారు

## అగ్రవర్ణాల చేతిలో కీలుబొమ్మలుగా మారిన ఆదివాసీ కోయ నాయకులు

ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన భూములను ఆక్రమించిన అగ్రవర్ణ మాఫియాను వదిలేసి, లంబాడీలపై విభజన విత్తనం చల్లడం చారిత్రాత్మక తప్పిదమని వక్తలు పేర్కొన్నారు. ల్యాండ్ మాఫియా, సాండ్ మాఫియా కలిసి గిరిజన ఐక్యతను దెబ్బతీయాలని కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. లంబాడీల అస్తిత్వం, ఆత్మగౌరవం, హక్కులను కాపాడుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా లంబాడీ మహోత్సవ ఉద్యమంను ప్రారంభించి, ఉద్యమాన్ని బలపరిచే దిశగా పోరాటం కొనసాగిస్తామని తీర్మానించారు.

ఎల్.జేపీసీ రాష్ట్ర కమిటీ నూతనంగా అధ్యక్షుడిగా జైసింగ్ రాథోడ్ వరంగల్ సమన్వయకర్తగా జాటోత్ కిషన్ నాయక్ వరంగల్, ప్రధాన కార్యదర్శి డా. రాజ్‌కుమార్ జాదవ్ హైదరాబాద్, ఉపాధ్యక్షులు అంగోత్ రాంబాబు నాయక్ భద్రాద్రి కొత్తగూడెం మూడవత్ ధర్మానాయక్ హైదరాబాద్ద రావత్ ప్రేమ్‌చంద్ నాయక్ ఖమ్మం ధరావత్ గణేష్ నాయక్ యాదాద్రి భువనగిరి, రాంబాల్ నాయక్ మహబూబ్ నగర్, శోభన్ నాయక్ ఖమ్మం, రామారావు నాయక్ ఆదిలాబాద్, రాందాస్ నాయక్ ఆదిలాబాద్, బానోత్ కృష్ణ నాయక్ నల్లగొండ, రమేష్ నాయక్ హైదరాబాద్, రేఖ్యా నాయక్ గద్వాల-జోగులాంబ, అజ్మీర ఫుల్‌సింగ్ నాయక్ భూపాలపల్లి, గుగులోత్ రాజు నాయక్ కరీంనగర్, బానోత్ మహేందర్ నాయక్ జనగాం మాలోత్ రవీందర్ చౌకిదర్ తదితరులను నియమితులైన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన లంబాడి విద్యార్థి నేతలు నెహ్రూ నాయక్ బంజారా వెంకట్ సునీల్ నాయక్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బోటింగ్‌లో లైవ్ జాస్కెట్లు ధరించడం ముఖ్యం



**ఎస్ఐ చల్ల రాజు ములుగు/ వెంకటాపూర్, అక్టోబర్ 12 (జనం సాక్షి):** దసరా మరియు దీపావళి సెలవు దినాలు పురస్కరించుకొని రామప్ప దేవాలయములో శనివారం మరియు ఆదివారం వీకెండ్ రోజులలో అధిక సంఖ్యలో భక్తులు రామప్ప రామలింగేశ్వర స్వామిని దర్శించడం జరుగుతుంది. అదేవిధంగా స్వామి దర్శనం అనంతరం టూరిస్టులు అందరు కూడా బోటింగ్ నిర్వహించడం జరుగుతుంది.కావున బోటింగ్ చేసే టూరిస్ట్ అందరూ తప్పనిసరిగా బోటింగ్ చేసే సందర్భంలో బోటింగ్ లైవ్ జాస్కెట్లను ధరించాలని ఆపరేటర్లకు ఆదివారం రోజున వెంకటాపూర్ ఎస్ఐ చల్ల రాజు తగిన సూచనలు చేయడం జరిగింది.సురక్షితంగా బోటింగ్ చేసి సంతోషం గా ఉండాలి అంటే కావాల్సిన చర్యలు తీసుకోవాలని బోటింగ్ యాజమాన్యం కు టూరిస్టులకు తెలియజేశారు.

## వంగర పీహెచ్‌సీలో పోలియో చుక్కలు



హై రిస్క్ ప్రాంతాల్లో మొబైల్ టీమ్ ప్రత్యేక దృష్టి

**భీమదేవరపల్లి, అక్టోబర్ 12(జనం సాక్షి) :** సబ్ నేషనల్ ఇమ్యూనైజేషన్ డే కార్యక్రమంలో భాగంగా వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పోలియో చుక్కల పంపిణీ విజయవంతంగా ముగిసింది.మొత్తం 23 పోలియో బూత్‌లు ఏర్పాటు చేసి, 0 నుండి 5 ఏళ్ల వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మొబైల్ టీమ్ ప్రత్యేకంగా ఇటుక బట్టీలు కోల్ మైన్ ప్రాంతాలు వంటి హై రిస్క్ ప్రాంతాలను సందర్శించి.8 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. వంగర పీహెచ్‌సీ పరిధిలో మొత్తం 96 శాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి డాక్టర్ రహ్మాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రుబీన్, సూపర్వైజర్ మోహన్,వాణి, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.